# కనుల పండువగా ఫలహార బండ్ల ఊరేగింపు

- పలు ఆలయాల్లో ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు పద్మారావుగౌడ్, డీ. నాగేందర్, శ్రీగణేశ్ పూజలు
- నృత్యాలతో అలరించిన భక్తులు

సికింద్రాబాద్, జూలై 29: సికింద్రాబాద్ పరిధిలో అమ్మవారి ఆషాఢమాస బోనాలే రెండు రోజుల పాటు కనుల పండువగా జరిగాయి. అమ్మవారి ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. తమను సల్లంగ చూడాలని వేడుకున్నారు. అమ్మవారలకు మహిళలు బోనం, సాకలు సమర్పించి మొక్కులు చెల్లిం చుకున్నారు. ఆదివారం రాత్రి చిలకలగూడ కట్ట మైసమ్మ, పోచమ్మ ఆలయంలో రాజ్యసభ సభ్యుడు మందాడి అనిల్‌కుమార్ యాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఫలహార బండ్ల ఊరేగింపులు

ఆషాఢ బోనాల ఉత్సవాల్లో భాగంగా భక్తులు అమ్మవారలకు సోమవారం తొట్టెలు సమర్పించా రు. అదేవిధంగా ఫలహార బండ్ల ఊరేగింపు నిర్వహించారు. పోతరాజుల విన్యాసాలు భక్తులను ఆకట్టుకున్నాయి. భక్తులు చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. వాడ వాడలా అమ్మవారి భక్తిపాటలు మారుమోగాయి. డీజే పాటలతో ఫలహారపు బండ్ల ఊరేగింపు కనులపండువగా సాగాయి.

### పార్సిగుట్టలో..

పార్సిగుట్ట బాపూజీనగర్‌లో తుమ్మ బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మవారి ఫలహార బండి ఊరేగింపులో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. లక్ష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు తుమ్మ రాజు, తుమ్మ శ్రీనివాస్, తుమ్మ దిలీప్, సాయి తదితరులు పాల్గొన్నారు.

### పూజలు చేసిన ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

సికింద్రాబాద్ : నియోజకవర్గంలోని పలు ఆలయాలను మాజీ డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావుగౌడ్ సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన బీఆర్ఎస్ యువనేత తీగుల్ల రామేశ్వర్‌గౌడ్, కార్పొరేటర్లు, నాయకులతో కలిసి పలహార బండ్ల ఊరేగింపులోనూ పాల్గొన్నారు. ప్రజలంతా ఉత్సాహంగా పాల్గొని నృత్యాలు చేశారు.

### బేగంపేట్ పరిధిలో..

బేగంపేట్ : బేగంపేట్‌లో ఆషాఢ బోనాల ఉత్సవాలు రెండు రోజుల పాటు వైభవంగా జరిగాయి. బేగంపేట శ్రీదేవి కట్టమైసమ్మ ఆలయం, ప్రకాశ్‌నగర్‌లోని భూలక్ష్మీ అమ్మవారికి మహిళలు పెద్ద ఎత్తున బోనాలు సమర్పించారు. ఉదయం ఆరు గంటల నుంచే ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. సోమవారం బేగంపేట శ్యాంలాల్, మయూరిమార్గ్, తాతాచారికాలనీ, అల్లంతోటబావి, ప్రకాశ్‌నగర్, పాటిగడ్డ తదితర ప్రాంతాల్లో అమ్మవారి ఆలయాల్లో బోనాలు, రంగం వేడుకలు జరిగాయి. బేగంపేట్ కార్పొరేటర్ మహేశ్వరి, స్థానిక బీఆర్ఎస్ నాయకులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. కట్ట మైసమ్మ ఆలయానికి వేలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం వివిధ ప్రాంతాల్లో అమ్మవారి తొట్టెల ఊరేగింపు కనుల పండువగా సాగాయి. బేగంపేట్ పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అదేవిధంగా ప్రకాశ్‌నగర్‌లోని భూలక్ష్మీ అమ్మవారి ఆలయంలో ఆలయ ధర్మకర్త విశాల్‌సుదం అధ్వర్యంలో జరిగిన రంగం వేడుకల్లో భవిష్యణ వాణి వినిపించారు.ఎమ్మెల్యే దానం నాగేందర్ పాల్గొన్న భూలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

### బొల్లారం పరిధిలో..

బొల్లారం : బోయిన్‌పల్లి సంజీవయ్య నగర్, చిన్నతోకట్టలోని పలు అమ్మవారి దేవాలయాల్లో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి పూజలు చేశారు. అనంతరం ఫలహార బండి ఊరేగింపులో పాల్గొన్నారు.


నీతాఫల్‌మండిలోని ఉప్పలమ్మ సమేత విజయదుర్గ ఆలయంలో పూజలు చేసిన సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్, తదితరులు

చిలకలగూడ కట్ట మైసమ్మ,పోచమ్మ ఆలయంలో పూజల్లో పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్ తదితరులు


బేగంపేట్‌లోని భూలక్ష్మీ అమ్మవారి ఆలయంలో జరిగిన రంగం వేడుకల్లో పాల్గొన్న భైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్

బొల్లారం : కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డిని సన్మానిస్తున్న నిర్వాహకులు

పార్సిగుట్ట బాపూజీనగర్‌లో అమ్మవారి ఫలహార బండి ఊరేగింపులో పాల్గొన్న లక్ష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్

సికింద్రాబాద్ : బీదల బస్తీలో తొట్టెల ఊరేగింపులో పాల్గొన్న రవిప్రసాద్‌గౌడ్ తదితరులు

మేడిబావిలో ఫలహార బండి ఊరేగింపులో పాల్గొన్న బేతాళ నరేశ్, హరికాంత్ తదితరులు

# మారేడ్‌పల్లిలో బోనాల ఉత్సవాలు

- మైసమ్మ ఆలయంలో పూజలు చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే శ్రీగణేశ్

మారేడ్‌పల్లి మైసమ్మ ఆలయంలో బోనాల ఉత్సవాలకు హాజరైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు గజమాలతో స్వాగతం పలుకుతున్న నిర్వాహకులు సి.కృష్ణయాదవ్, తదితరులు

మారేడ్‌పల్లి, జూలై 29: మారేడ్‌పల్లిలోని మైసమ్మ ఆలయంలో రెండో రోజులపాటు బోనాల ఉత్సవాలు కనులపండువగా జరిగాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతింబించేలా ఆలయ నిర్వాహకులు చిత్రబోయిన సి. కృష్ణయాదవ్ (గొల్ల కిట్లు), తిరుమల వంశీ ఆధ్వర్యంలో సోమవారం బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేశ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు సి. కృష్ణయాదవ్ వారికి పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే శ్రీగణేశ్ ఆకాంక్షించారు.

### ఫలహార బండ్ల ఊరేగింపు

మారేడ్‌పల్లి పురవీధుల్లో డప్పులచప్పుళ్ల, పోతరాజు విన్యాసాలు, శివసత్తులు పూనకాల నడుమ తొట్టెలు, ఫలహార బండ్ల ఊరేగింపు కనుల పండువగా జరిగింది. వివిధ జిల్లాల నుంచి వచ్చిన కళాకారులు తమ ప్రదర్శనలు, నృత్యాలతో ఆకట్టుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మారేడ్‌పల్లి పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

మారేడ్‌పల్లి మైసమ్మ ఆలయంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్‌ను సత్కరిస్తున్న ఆలయ కమిటీ నిర్వాహకులు సి. కృష్ణయాదవ్, తదితరులు


మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును సత్కరించిన కృష్ణయాదవ్, తదితరులు

## బీఆర్ఎస్ నాయకురాలు సుజాత మృతి

బన్సీలాల్‌పేట్, జూలై 29 : భోలక్‌పూర్‌కు చెందిన బీఆర్ఎస్ మహిళా నాయకురాలు సజాత (42) అనారోగ్యంతో సోమవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ భోలక్‌పూర్‌లోని ఆమె నివాసంలో సుజాత మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సాయంత్రం బన్సీలాల్‌పేట్‌లో సుజాత అంత్యక్రియలు నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ముఖేష్ గౌడ్‌కు ఘన నివాళి

అబిడ్స్, జూలై 29 : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి మూల ముఖేష్‌గౌడ్ 5వ వర్ధంతిని సోమవారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఆయన కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు. సంస్మరణ సభలో పలువురు తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు పాల్గొని ముఖేష్‌గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి, తెలంగాణ బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, తీగుళ్ల పద్మారావుగౌడ్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, మాగంటి గోపీనాథ్, టి. రాజాసింగ్, మక్కన్‌సింగ్, ప్రకాశ్ గౌడ్, ఎమ్మెల్సీ ప్రభాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముఖేష్‌గౌడ్‌కు నివాళులర్పిస్తున్న మంత్రి సీతక్క, తదితరులు

## బ్రాహ్మణ సేవా వాహిని రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రాకేశ్‌కుమార్

కుత్బుల్లాపూర్, జూలై29 :బ్రాహ్మణ సేవా వాహిణి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొంపల్లి జయభేరి ప్రాంతానికి చెందిన యూత్ అధ్యక్షులు కొండపల్లి రాకేశ్‌కుమార్ నియామకమయ్యారు. బీఎస్‌వీ ఫౌండర్ శేషం రఘుకిరణాచార్యులు, మాజీ ఎంపీ సముద్రాల వేణుగోపాలాచార్యులు నియామక పత్రాన్ని అందించారు. సుదర్శన్ లైవ్ టీవీ ఫౌండర్ కృష్ణ ప్రత్యేక ప్రశంసాపత్రాన్ని అందజేసి పుష్పగుచ్చంతో సత్కరించారు.

## అలరించిన చిన్నారుల నృత్యోత్సవం

వెంపటి కూచిపూడి నృత్య అకాడమీ ఆధ్వర్యంలో నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో చిన్నారుల నృత్యోత్సవం జరిగింది. వెంపటి లక్ష్మణకుమార్ శిష్యబృందం నర్తించి ప్రశంసలు అందుకున్నారు. గురువులు బోనాల కిరణ్మయి, గీతాలక్ష్మి, కిశోర్‌కుమార్, భాస్కర్ మైలవరపు తదితరులు హాజరై చిన్నారులను అభినందించారు.

– తెలుగుయూనివర్సిటీ

## అండర్-18 టెన్నిస్ ట్రోఫీ గెలిచిన సాయిఅనన్య

ఆల్ ఇండియా టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోనిపట్ బిల్‌బిలానీ లో 27న జరిగిన అండర్-18 టెన్నిస్ టోర్నమెంట్‌లో నల్లకుంటకు చెందిన సాయిఅనన్య వారణాసి ట్రోఫీ గెలుపొందింది. ఢిల్లీకి చెందిన నీలాక్షిని 5-7, 6-2, 6-3 స్కోరుతో ఓడించి ట్రో ఫీని కైవసం చేసుకున్నది. ఈ సందర్భం గా టోర్నమెంట్ డైరెక్టర్ సిద్ధార్థ్ అసోద నుంచి సర్టిఫికెట్‌ను అందుకున్నది. – అంబర్‌పేట

## స్ఫూర్తి ప్రదాత జైపాల్‌రెడ్డి

కాచిగూడ : సామాజిక స్ఫూర్తి ప్రదాత ఎస్.జైపాల్‌రెడ్డి అని బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి ఆధ్వర్యంలో 'సామాజిక న్యా యం – జైపాల్‌రెడ్డి' అంశంపై సోమవారం కాచిగూడ రాష్ట్ర కార్యాలయంలో సెమినార్ నిర్వహించారు. జైపాల్‌రెడ్డి చిత్రపటానికి కృష్ణమోహన్‌రావు, కుమారస్వామి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్స్ బాగయ్య, శ్రీనివాస్, సతీశ్, డాక్టర్ వెంకటరమణ, యుగేందర్ గౌడ్, రేఖారాణి, సరోజనమ్మ, సమ్మయ్య, రాధిక, మురళీకృష్ణ, లక్ష్మణ్ యాదవ్ పాల్గొన్నారు.

## పేదలకు భరోసా సీఎం ఆర్ఎఫ్ : ఎమ్మెల్యే

మియాపూర్, జూలై 29: సీఎం ఆర్ఎఫ్ పేదలకు భరోసానిస్తుందని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. మియాపూర్ డివిజన్‌కి చెందిన గాలయ్య గౌడ్‌కు అత్యవసర వైద్య సేవల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ. 60వేల చెక్కును కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఎమ్మెల్యే గాంధీ ఆదివారం తన నివాసంలో అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో నరేశ్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ప్రకృతితో మమేకమై జీవించాలి

బేగంపేట్ జూలై 29: ప్రతి ఒక్కరూ ప్రకృతితో మమేకమై జీవించాలని పర్యావరణ సంస్థ గ్లోబల్ చైర్మన్ డాక్టర్ హరి ఇప్పనపల్లి పేర్కొన్నారు. ప్రముఖ సంఘ సేవకులు, పర్యావరణ ప్రేమికులు, ఐఆర్ఎస్ అధికారి, కేంద్ర ప్రభుత్వ ఇన్‌కాంటాక్స్ తెలుగు రాష్ట్రాల కమిషనర్ జీవన్‌లాల్ జన్మదినం సందర్భంగా సోమవారం బేగంపేట్‌లోని దేవనార్ అంధుల పాఠశాలలో జాతీయ స్థాయి సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హరి ఇప్పనపల్లి పాల్గొని మాట్లాడారు. లావుడియా జీవన్‌లాల్ జన్మదినం సందర్భంగా ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ సదస్సు నిర్వహించడం శుభపరిణామమన్నారు. దివ్యాంగ విద్యార్థులను ప్రకృతి ఉద్యమంలో భాగస్వాములను చేయడం అభినందనీయమన్నారు. సామాజిక సృహ, బాధ్యతను నిర్వర్తించడం కోసం సదస్సు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సీహెచ్ భద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీ రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్రకుమార్, పాఠశాల చైర్మన్ సాయిబాబా గౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ హరి, పాల్గొన్న దివ్యాంగ విద్యార్థులు

## బోర్‌వెల్ మరమ్మతులు

బొల్లారం, జూలై 29: కంటోన్మెంట్ రెండో వార్డు అన్నానగర్‌లో కొద్ది రోజుల క్రితం బోర్‌వెల్ చెడిపోడంతో బస్తీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానికుల సమాచారంతో సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సామ్సన్ రాజు కంటోన్మెంట్ బోర్డు అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. కార్యక్రమంలో మురళి, మహేందర్, నాగరాజు, కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాగర్‌సోల్ రైల్లో చోరీ

కాచిగూడ : నాగర్‌సోల్ రైల్లో ప్రయా ణికురాలి బ్యాగులోంచి గుర్తుతెలియని వ్యక్తులు ఆభరణాలు, ఫోన్ తస్కరిం చారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప వివరాల ప్రకారం.. సుచిత్రకు చెందిన మురళీమోహన్ భార్య హేమ నాగర్‌సోల్ రైల్లో కాచిగూడకు వస్తుం డగా ధర్మాబాద్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు బోగిలోకి చొరబడి బ్యాగులోని 8 గ్రా. బంగారు ఆభ రణాలు, ఫోన్ దొంగిలించుకుని పారిపోయారు. సోమవారం హేమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, విచారణ నిమిత్తం ధర్మాబాద్ రైల్వే పీఎస్‌కు బదిలీ చేసినట్లు తెలిపారు.

# స్కందగిరి సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో కావడి పూజ

పద్మారావునగర్‌లోని స్కందగిరి సుబ్రహ్మణ్యస్వామి దేవాలయంలో సోమవారం ఆడి కృతిక(ఆషాఢ) మాసం సందర్భంగా కావడి పూజను వైభవంగా నిర్వహించారు. పురుషులు కావడిని భుజాన ఎత్తుకోగా మహిళలు పాలకుండను పట్టుకుని ఆలయం చుట్టూ గిరి ప్రదక్షిణ చేశారు. అనంతరం ఆలయంలోకి వెళ్లి శ్రీసుబ్రహ్మణ్య స్వామికి పాలతో అభిషేకం నిర్వహించి మొక్కులను చెల్లించారు. ఈ కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు.

– బన్సీలాల్‌పేట్, జూలై 29

# స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయండి..

ఆల్విన్‌కాలనీ డివిజన్ ఉషాముళ్లపూడి దారిలో భవ్యాస్ తులసీవనం వద్ద కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీసులు ఆదివారం పర్యటించారు. జగద్గిరిగుట్ట గాజులరామారం ఎల్లమ్మ బండ సహా జాతీయ రహదారి మీదుగా నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తున్నందువల్ల ప్రమాదాలకు ఆస్కారం లేకుండా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని తులసీవనం వాసులు పోలీసులను కోరారు. కీలకమైన ఉషాముళ్లపూడి దారిలో డివైడర్ల నిర్మాణం ద్వారా ట్రాఫిక్ నియంత్రణ, ప్రమాదాలకు ఆస్కారం ఉండదన్నారు. పాదచారులు, వాహనదారులు కాలనీవాసుల భద్రత దృష్ట్యా వాటిని ఏర్పాటు చేయాలని కోరారు. వీలైనంత త్వరగా నివారణ చర్యలు చేపడుతామని పోలీసులు పేర్కొన్నట్లు కాంగ్రెస్ మహిళా నేత సత్తూర్ శిరీష పేర్కొన్నారు. ఈ పర్యటనలో ట్రాఫిక్ ఏసీపీ వెంకటయ్య, ఇతర అధికారులు సిబ్బంది, తులసీవనం వాసులున్నారు.

– మియాపూర్, జూలై 29